రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల విజేతకు సన్మానం


పిఇటి ఎ.సూర్యకుమారికి సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విజయం సాధించిన అమలాపురం మండలం పాలగుమ్మి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పిఇటిగా పనిచేస్తున్న ఎ. సూర్యకుమారి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సూర్యకుమారి ప్రతిభ కనబరిచి ఐదు ఈవెంట్లో విజేతగా నిలిచారు. వాలీబాల్ విన్నర్స్, త్రోబాల్ విన్నర్స్, బ్యాడ్మింటన్ డబుల్స్ విన్నర్స్, అథ్లెటిక్స్ ఈవెంట్లలో షాట్‌పుట్ సెకండ్, జావలిన్ త్రో థర్డ్ ప్లేసుతో విజేతగా నిలిచి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని పలువురు కొనియాడారు.



ఇక సమరమే..!

ముగిసిన పట్టభద్రుల ఎంఎల్‌సి నామినేషన్ల విత్‌డ్రా పర్వం - ఆఖరి రోజు 8 నామినేషన్లు ఉపసంహరణ

ఎన్నికల బరిలో 35 మంది అభ్యర్థులు - పిడిఎఫ్, టిడిపి అభ్యర్థుల మధ్య గట్టి పోటీ

పట్టభద్రుల ఓటర్ల ఫోన్ నెంబర్లన్నీ అధికార పార్టీ అభ్యర్థి చేతిలోకి - నిబంధనల ప్రకారం ఫోన్ నెంబర్లు ఇవ్వొచ్చా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచార సమరం ఊపందుకోనుంది. ఫిబ్రవరి మూడో తేదీన ప్రారంభమైన నామినేషన్ల పర్వం గురువారం విత్‌డ్రాల పర్వంతో ముగిసింది. మొత్తం 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా 11 నామినేషన్లు పరిశీలనలో తిరస్కరణకు గురయ్యాయి. ఇక మిగిలిన 43 నామినేషన్లలో విత్‌డ్రాకు ఆఖరిరోజైన గురువారం ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎన్నికల బరిలో 35 మంది అభ్యర్థులు మిగిలారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా లెక్క తేలిపోవడంతో ఇక నుంచి ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనుంది. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో గురువారం ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 35 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. అందుకు సంబంధించి అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,14,984 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల్లో మొత్తం 113 మండలాల్లో ఈ ఎన్నికలు జరగనుండగా ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు 440 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు 1,83,347 మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,31,618 మంది, ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 19 మంది ఉన్నారు.

ఓటర్ల ఫోన్ నెంబర్లు అధికార పార్టీ అభ్యర్థి చేతిలోకి

ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులు, టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నువ్వానేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థి రాజశేఖరం గెలుపు కోసం కూటమికి చెందిన మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపీలతోపాటు కూటమి పార్టీలైన జనసేన, బిజెపి నేతలు పని చేస్తున్నారు. ఉద్యోగ, కార్మికులతోపాటు పలు ప్రజాసంఘాలు, పట్టభద్రులు పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులు తరపున ప్రచారం చేస్తున్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో దాదాపు 3.14 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లకు సంబంధించిన ఫోన్ నెంబర్లు మొత్తం అధికార పార్టీ అభ్యర్థి చేతిలోకి ఎలా వచ్చాయనే ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది. నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో పేర్లు తప్ప ఫోన్ నెంబర్లు ఉండవు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్ల ఫోన్ నెంబర్లు ఎవరికీ ఇవ్వకూడదని అధికారులు చెబుతున్నారు. మరి ఫోన్ నెంబర్లు అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి ఎలా వెళ్లాయో అధికారులు, ఎన్నికల సంఘం చెప్పాల్సి ఉంది. ఫోన్ నెంబర్లు తీసుకున్న అధికార పార్టీ అభ్యర్థి తన వాయిస్ సందేశాలను ఓటర్లకు పంపిస్తూ తనకు ఓటేయాలని కోరుతున్నారు. ఓటర్ల ఫోన్ నెంబర్లు అభ్యర్థులకు ఇవ్వొచ్చు అనే నిబంధన ఉంటే బరిలో నిలిచిన మిగిలిన అభ్యర్థులందరికీ ఓటర్లు ఫోన్ నెంబర్లు ఇవ్వాల్సి ఉంటుంది. అలాకాకుండా అధికార పార్టీ అభ్యర్థికి మాత్రమే ఓటర్ల ఫోన్ నెంబర్లు వెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనిపై అధికారులు సమాధానం చెప్పాలనే డిమాండ్ పెద్దఎత్తున విన్పిస్తోంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సైతం ఈ ఫోన్ నెంబర్లను ఉపయోగించుకునే పరిస్థితి ఉంది. ఓటర్ల ఫోన్ నెంబర్లు అధికార పార్టీ అభ్యర్థికి వెళ్లడంపై ఎన్నికల అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే

1.దిడ్ల వీరరాఘవులు (డివి.రాఘవులు) (పిడిఎఫ్ అభ్యర్థి)
2.కాట్రు నాగబాబు (తెలుగు నవగర్జన)
3.షేక్ హుస్సేన్ (రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా)
4.కట్టా వేణుగోపాలకృష్ణ (స్వతంత్ర అభ్యర్థి)
5.కాండ్రేగుల నరసింహం (స్వతంత్ర అభ్యర్థి)
6.కాళ్లూరి కృష్ణమోహన్ (స్వతంత్ర అభ్యర్థి)
7.కుక్కల గోవిందరాజు (స్వతంత్ర అభ్యర్థి)
8.కునుకు హేమాకుమారి (స్వతంత్ర అభ్యర్థి)
9.క్రైలా లావణ్య (స్వతంత్ర అభ్యర్థి)
10.గౌతంబాబు కొల్లు (స్వతంత్ర అభ్యర్థి)
11.చిక్కాల దుర్గారావు (స్వతంత్ర అభ్యర్థి)
12.తాళ్లూరి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి)
13.దత్తాత్రేయ నోరి (స్వతంత్ర అభ్యర్థి)
14.పేరాబత్తుల రాజశేఖరం (తెలుగుదేశం)
15.దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి)
16.నీతిపూడి సత్యనారాయణ (స్వతంత్ర అభ్యర్థి)
17.పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి)
18.పిప్పళ్ల సుప్రజ (స్వతంత్ర అభ్యర్థి)
19.పేపకాయల రాజేంద్ర (శుభ) (స్వతంత్ర అభ్యర్థి)
20.బొడ్డు శ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్థి)
21.బొమ్మనబోయిన విఎస్‌ఆర్ మూర్తి (స్వతంత్ర అభ్యర్థి)
22.బొమ్మిడి సన్నిరాజ్ (స్వతంత్ర అభ్యర్థి)
23.బండారు రామ్మోహన్‌రావు (స్వతంత్ర అభ్యర్థి)
24.భీమేశ్వరరావు చిక్కా (స్వతంత్ర అభ్యర్థి)
25.మాకే దేవిప్రసాద్ (స్వతంత్ర అభ్యర్థి)
26.మెర్ల శాస్త్రులు (స్వతంత్ర అభ్యర్థి)
27.మోకన అంబేద్కర్ (స్వతంత్ర అభ్యర్థి)
28.రాజపూడి (స్వతంత్ర అభ్యర్థి)
29.జెటి రామారావు (స్వతంత్ర అభ్యర్థి)
30.రేవులగడ్డ ముఖేష్‌బాబు (స్వతంత్ర అభ్యర్థి)
31.వానపల్లి శివగణేష్ (స్వతంత్ర అభ్యర్థి)
32.ఎం.శ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్థి)
33.శ్రీనివాస్ విష్ణువర్ధుల (స్వతంత్ర అభ్యర్థి)
34.జివి.సుందర్ (స్వతంత్ర అభ్యర్థి)
35.హాసన్ షరీఫ్ (స్వతంత్ర అభ్యర్థి)

ప్రచారం చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులు

పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై పని చేస్తున్న తనకు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు కోరారు. గురువారం ఆయన నగరంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిఆర్‌ఆర్ విద్యాసంస్థలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాల యాలు, హైస్కూళ్లు, వాకర్స్ గ్రౌండ్స్, వివిధ సంఘాల పెద్దలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఐదుచోట్ల గ్రాడ్యుయేట్ ఓటర్లతో గెట్ టూ గెదర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అభ్యర్థి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగా వకాశాల కల్పన, ఉద్యోగుల పిఆర్‌సి, ఐఆర్, ఉపా ధ్యాయ, ఉద్యోగుల సమస్యలు, ఎయిడెడ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తాన న్నారు. వీరరాఘవులుకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, గుడిపాటి నరసింహారావు, వైఎస్.కనకారావు, కె.రామాంజనే యులు, పి.రవి, జి.శివకుమార్, కె.విజయలక్ష్మి, లాయర్స్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, జెవివి నాయకులు ఎస్‌ఎన్.రమేష్ పాల్గొన్నారు.

కాట్రేనికోన: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డివి.రాఘవులుకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికులు కాట్రేనికోనలో పలు ప్రభుత్వ కార్యాలయంలో పట్టభద్రులను కలిసి జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో తమ మొదటి ప్రాధాన్యత ఓటును కార్మికుల పక్షాన పోరాడే రాఘవులకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు విత్తనాల రాంబాబు, విప్పర్తి మోహన్ రావు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలో పలు ప్రాంతాలకు ఈ నెల 15న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుం దని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10నుంచి సాయంత్రం 8 గంటల వరకు మండల పరిధిలోని చెయ్యరు సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ 5 ఎంవిఎ నుంచి 8 ఎంవిఎకు పెంచు తున్న కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని చెయ్యేరు, చెయ్యేరు అగ్రహారం, పెనుమల్ల, ఉప్పూడి, బంటు మిల్లి, లక్ష్మీవాడ గ్రామాలకు సరఫరా నిలిపి వేస్తారన్నారు.

టెన్త్‌లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-రాజోలు

మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్షా సిఎంఒ బొరుసు సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం రాజోలు మండల విద్యాశాఖ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశం సమావేశంలో అయన మాట్లాడుతూ పాఠశాలల అకడమిక్ విషయాలపై చర్చించామన్నారు. సిఆర్‌ఎంటిల జాబ్‌చార్ట్‌లో భాగంగా పాఠశాలల సందర్శన, రిపోర్ట్స్ నిర్వ హణపై తగు సూచనలు ఇచ్చారన్నారు. అలాగే తాటిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కడలి జడ్‌పి ఉన్నత పాఠశా లలను సందర్శించి ఆయా పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు అనుసరిస్తున్న ప్రణాళిక, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలలో విద్యార్థుల విద్యాప్రగతి తదితర అంశాలపై పరిశీలించి డిఇఒ షేక్ సలీం భాషా ఆదేశానుసారం పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. అనంతరం స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై తగిన శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి 1, 2 నల్లి మనోహరం, టిఎస్కెడి ప్రసాదరావు, ఎంఐఎస్ కో. ఆర్డినేటర్ అడబాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సిఎంఒ బి.సుబ్రహ్మణ్యం

సాఫ్ట్‌వేర్ జాబ్‌మేళాలో 225 మంది ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపరంలోని గురువారం నిర్వహించిన సాఫ్ట్ వేర్ జాబ్‌మేళాలో 225 ఎంపికయ్యారు. దేశంలోని ప్రముఖ ఐటీ కంపెనీలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలోని విఎస్‌ఎం కళాశాలలో గురువారం మెగా సాఫ్ట్‌వేర్ జాబ్ మేళా ఏర్పాటు చేశారు. జాబ్ మేళాకు అత్యధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జాబ్ మేళా ను ప్రారంభించారు. ఈ జాబ్ మేళా కు దేశవ్యాప్తంగా 23 ఐటీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పొందిన 1300 మందికి బ్రాంచ్‌ల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి, 225 మందిని ఎంపిక చేశారు. ఈ మెగా జాబ్ మేళాకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి సైతం నిరుద్యోగులు హాజరయ్యారు. ఒక కంపెనీ 16 మందిని ఎంపిక చేసి రూ.8 నుంచి రూ.12 లక్షల ప్యాకేజీ ఇచ్చిందన్నారు. మిగిలిన కంపెనీలు కూడా రూ.3 నుంచి రూ.9 లక్షల ప్యాకేజీ అందిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా రూపుమాపాలనే తన కుమారుని ఆశయం మేరకు ఈ మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళాను నిర్వహించామన్నారు. ఎన్నో కష్టాలను అధిగమించి ఇంజినీరింగ్ పూర్తి చేసిన నిరుపేద కుటుంబాల అవస్థలు చూసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇవి కాకుండా మరో రెండు కంపెనీలతో ఒప్పందం జరిగిందని, అలాగే త్వరలో ఒక డ్రోన్ కంపెనీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు కోసం తన కుమార్తె, సాఫ్ట్ వేర్ నిపుణురాలు శ్రీ సత్య ను ప్రశంసించారు. తమ ఆహ్వానం మేరకు రామచంద్రపురం తరలివచ్చిన ఐటి దిగ్గజ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు, టెన్త్,ఇంటర్, డిగ్రీ జాబ్ మేళాలు నిర్వహించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోవల్సెన్ డిజిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ పొన్నగంటి, వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగులు

సత్వర వైద్య సేవల కోసం అద్దె వాహనం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ఉన్న జిల్లా సత్వర వైద్య సేవలు కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య అవసరాలు ఉన్న పిల్లలను గ్రామాల నుంచి చికిత్స కొరకు కేంద్రానికి తరలించుటకు అద్దెకు తీసుకున్న వాహనాన్ని జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు ప్రారంభించారు. జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ దుర్గారావు దొర మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాలలో జరుగుచున్న యన్‌సిడిసిడి సర్వే లో గుర్తించిన చిన్నారు లను స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఉన్న జిల్లా సత్వర వైద్య సేవలు కేంద్రానికి తరలించి ప్రత్యేక సేవలు అందించాలనే ప్రధాన ఉద్దేశంతో వాహనాన్ని అందుబాటు లో కేవలం జరిగిందన్నా రు. కావున సిబ్బంది అందరు గ్రామాలలో ప్రజానీకానికి ఈ యొక్క విషయాన్ని తెలియజేసి తెలియచేసి వైద్య సేవల అవసరమైన వారు ఈ యొక్క తరలింపు సేవలను సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన పెంపొందించాల న్నారు .ఈ కార్యక్రమ ంలో అదనపు డిఎంహెచ్ఒ సిహెచ్‌వి.భారత లక్ష్మి, ఆర్‌బియస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జాన్లేవి, యుపిహెచ్‌సి సిబ్బంది, ప్రాంతీయ వైద్యులు సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.దుర్గారావు

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక- ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం దాతలు విరాళం అందజేశారు. రావులపాలానికి చెందిన యమ్.విశ్వనాథం, చంద్రమాణిక్యం దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 1,10,120 ఆలయ డిసి నల్లం చక్రధర్ రావు అన్నదాన భవన నిర్మాణానికి విరాళం అందజేశారు. దాతలకు స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు.

జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో..

ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో శ్రీ జగన్మోహిని కేశవ మరియు గోపాలస్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానానికి దాతలు విరాళాలు అందజేశారు. గురువారం గుంటూరుకు చెందిన మోదుగుల నాగభూషణ రెడ్డి, విజయలక్ష్మి దంపతులు రూ.5,116 విరాలం ఆలయ ఇఒ బివి.రమణమూర్తికి అందజేశారు. అలాగే హైదరాబాద్ చెందిన ఏలేశ్వరపు శివకుమార్ శర్మ, మాధవి దంపతులు రూ.10,116 విరాళం ఇఒకు అందజేశారు. దాతలకు స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చరిత్ర పుస్తకం, శేష వస్త్రానికి ఆలయ అధికారులు అందజేశారు.

ఎంపిపి పాఠశాలకు గ్యాస్ స్టవ్ అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన స్టీల్ గ్యాస్ స్టౌవ్‌ను స్థానిక జనసేన నాయకులు కడలి శ్రీనాగ మోహనసాయి మణికంఠ, పిల్లి శంకరం తమ సొంత నిధులతో కొనుగోలు చేశారు. వారు గురువారం పాఠశాల హెచ్‌ఎం వుడతా వెంకటేశ్వరరావు సమక్షంలో మిడ్‌డే మీల్స్ నిర్వాహకులకు గ్యాస్ స్టౌవ్ అందజేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు వాసానాగవీరదుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిపి పాఠశాలకు స్టౌవ్ అందజేస్తున్న దాతలు

జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లో వరి సాగు

ప్రజాశక్తి - మామిడికుదురు

జిల్లాలో 1.65 లక్ష ల ఎకరాల్లో వరి సాగు చేపట్టారని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసు బాబు తెలిపారు మొగలికుదురు రైతు సేవ కేంద్రంలో చేపట్టిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని గురువారం ఆయన సందర్శించారు 20వేల టన్నుల యూరియా రైతులకు అందుబాటులో సిద్ధం చేశామన్నారు పంటపై ఎలుకలు చేసేనష్టము, నిర్మూలనపై చేపట్టవలసిన యజమాన్య పద్ధతులు వివరించారు సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టిన నాడే వాటిని పూర్తిస్థాయిలో నివారించవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ వై.జ్యోతిర్మయ, డిఆర్‌సి ఎడిఎ రాజశేఖర్, డాట్ సైంటిస్ట్ నందకిషోర్, పి.గన్నవరం ఎడిఎ రామ్మో హన్రావు, వ్యవసాయాదికారిణి బి.మృదుల, సహాయకులు కె శ్రీహరి, ఎంవిఎన్.రెడ్డి రైతులు పాల్గొన్నారు

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి



బర్డ్ ఫ్లూపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రస్తుత సీజన్లో వ్యాపిస్తున్న బర్డ్ ఫ్లూ వ్యాధిపై కోళ్ల ఫారాల నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ ఎడి ఎల్.అనిత అన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి కోళ్లు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని వెటర్నరీ కార్యాలయంలో ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు. ఏ వ్యాధి అయినా ప్రబలడానికి కారణం మనం ఏర్పాటు చేసుకున్న ఫారంలలో పరిశుభ్ర వాతావరణం లేనప్పుడు సంభవిస్తుందన్నారు. అలాగే కోళ్లను పెంచే వారు తగిన జాగ్రత్తలతో వాటిని తాకాలని ఆమె సూచించారు. కోళ్లతో పాటు జంతువులకు వ్యాధి సోకిన అనుమానాలు కలిగినట్లయితే వెంటనే స్థానిక పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు. అలాగే వెటర్నరీ డివిజన్ పరిధిలో ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలు ఉండగా వీటి చెక్‌పోస్టుల వద్ద సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి, కోళ్ల తరలింపును అరికడుతున్నట్లు ఆమె తెలిపారు. కోళ్ల ఫారాల నిర్వాహకులు పశుసంవర్ధక శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకుంటూ నడుపుకోవాలన్నారు. అలాగే కోళ్ల ఫారాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి నిర్వాహకుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంత వరకూ డివిజన్ పరిధిలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన దాఖలాలు లేవని ఆమె వివరించారు.

బాల్ బ్యాడ్మింటన్ రిఫరీ బోర్డు మెంబర్‌గా వెంకట్రావు

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన రికార్డు అసిస్టెంట్ వారా వెంకట్రావు బాల్ బ్యాడ్మింటన్ ఆఫ్ ఇండియా రిఫరీ బోర్డు మెంబర్‌గా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టికెవి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటకలో జరిగిన 70 వ నేషనల్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆయన నేషనల్ రిఫరీగా వ్యవహరించారని తెలిపారు.

మానవతా సేవా సంస్థ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక సర్ సివి.రామన్ స్కూల్ నందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాల్ రావు అధ్యక్షతన లయన్ జంపన సుమన్ వర్మ ఆధ్వర్యంలో అమలాపురం పరిసర ప్రాంతాల్లో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేయుటకు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ రాష్ట్ర ఆత్మీయ సహకార కమిటీ ఛైర్మన్ ఎస్.జానకిరామరాజు, ఉండ్రాజవరం ఛైర్మన్ టివి. కృష్ణారావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వారిద్దరూ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 2004లో నమోదు చేశామన్నారు. ఈ సంస్థ ద్వారా పర్యావరణం పరిరక్షణ, అంబులెన్సు, విద్యార్థులకు ఆర్థిక సాయం, నైతిక విలువల బోధన, వాటర్ ట్యాంకర్లు, శాంతి రథాలు, ఫ్రీజర్లు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సేవా సంస్థని అమలాపురం ప్రాంతాల్లో కూడా విస్తరించాలని ఉద్దేశంతో ఇక్కడికి వచ్చామన్నారు. ఈ సేవా సంస్థలో సభ్యుడుగా కావడానికి సంవత్సరానికి కేవలం రూ.600 ర చెల్లించి సభ్యుడుగా జాయిన్ అయ్యి మానవతా స్వచ్ఛంద సేవా ద్వారా పైన తెలిపిన కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువెళ్లే విధంగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వపు మల్టిపుల్ ఛైర్‌పర్సన్ లయన్ అనిల్ కుమార్ జైన్, లయన్ సుధా గణపతి, లయన్ చిక్కాల సతీష్, లయన్ నడింపల్లి వెంకట రామరాజు,లయన్ పెనుమాల చిట్టిబాబు, లయన్ బూరగాయల శివరామకృష్ణ, లయన్ యెర్రమెల్లి విశ్వేశ్వరరావు ఇతరుల లయన్స్ క్లబ్ సభ్యులు గొడిలంక గ్రామ పెద్దలు పాలొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిసర ప్రాంతంలో ఉన్న క్వారీ గోతుల్లో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు గురువారం దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.4,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పివిఎస్.మూర్తి తెలిపారు.

కేంద్ర బడ్జెట్ పై ద్రాక్షారామలో నిరసన ప్రదర్శన

సామాన్యులకు ప్రయోజనం చేకూర్చని కేంద్ర బడ్జెట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

వికసిక్ భారత్ -2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్య ప్రజలు, రైతు కూలీలకు, కౌలు రైతులకు, కార్మికులకు, మహిళలకు ప్రయోజనం లేదని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు వి.భీమశంకరం, బి.సిద్ధు విమర్శించారు. ద్రాక్షరామలో గురువారం యానం రోడ్ లో గల అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వి.భీమశంకరం, బి.సిద్ధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసిందని, విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించిందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చింత రాజారెడ్డి, అంబటి కష్ణ, దళిత నాయకులు వి.రామకృష్ణ గుబ్బల శ్రీను, పట్టాభి, వీర, వాసంశెట్టి అనంతలక్ష్మి, బి.సాయి దుర్గ, ఆటో యూనియన్ నాయకులు పోతుల సుధాకర్, కె.సూరిబాబు, ఎం.సత్యానారాయణ, నాని తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో హంస వాహనంపై స్వామివారి తెప్పోత్సవం

ఘనంగా భీమేశ్వరుని తెప్పోత్సవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇక్కడ గల సప్త గోదావరి నది జలాలలో విద్యుత్ దీపాలతో ఆలంకరించిన హంస వాహనంపై భీమేశ్వరస్వామి, మాణిక్యంబ అమ్మవారి ఉత్సవ విగ్రహాలను విహరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆధ్వర్యంలో తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయ ఇఒ అల్లు దుర్గ భవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, సూరపురెడ్డి వెంకన్న బాబు, మామిడిపల్లి రాజు, యాత్రికులు పాల్గొన్నారు.

సిబిఎస్ఇ సిలబస్‌పై ఆందోళన వద్దు

ప్రజాశక్తి - యానాం

ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం అయ్యే 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు సిబిఎస్ఇ సిలబస్‌పై ఆందోళన చెందవద్దని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. గురువారం స్థానిక రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యాశాఖ అధికారి పంపన లక్షణ ప్రవీణ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ బాయ్స్ హైస్కూల్, కమలా నెహ్రూ గర్ల్స్ హైస్కూల్, రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్స్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపా ధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విన్నట్లయితే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిం చగల్గుతారని అన్నారు. తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలల్లో చదివిం చలేకే ప్రభుత్వ పాఠశాలల్లో చదివస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. 10వ తర గతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, పాఠ శాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు ఆయన పెన్నులు, పెన్సిళ్ళు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, కమిడి ప్రభాకర్‌రావు, కెఎన్.లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలపై మల్లాడి సమీక్ష

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో నెలకున్న సమస్యలు, వివిధ అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి అధ్యక్షతన పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, పిడబ్ల్యూడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ళ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారం భించారు. తొలుత వేణు గోపాలస్వామి ఆలయంలో కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామితో కలిసి ఎంఎల్ఎ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, కూటమి నాయకులు కంటే జగదీశ్‌మోహన్, నిమ్మకాయల కిరణ్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - అమలాపురం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎన్ని కల సాధారణ పరిశీలకులు కె .సునీత జిల్లా కలెక్టర్లను, జిల్లా ఎస్‌పిలను ఆదేశించారు. గురువారం ఏలూరు కలెక్టర్ కార్యా లయం నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అల్లూరి సీతా రామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ డాక్టర్ బి.ర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలకు శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను సమీక్షించారు. వనరబుల్ పోలింగ్ కేంద్రాలు, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు బందోబస్తు ప్లాన్, మానవ వనరులు అందుబాటు వనరబుల్ లొకేషన్లో పోలింగ్ కేంద్రాల మ్యాపులు రూట్, జోనల్ మ్యాపులు చిత్రీకరణ కంట్రోల్ రూమ్ ఏర్పాటు, తహశీల్దార్లు, ఉప తహశీల్దార్ల ను ప్రొసిడింగ్ అధికారులుగా నియామకాలు, బ్యాంకు ఉద్యోగులను సూక్ష్మ పరిశీలకులుగా ఇతర సిబ్బందిని ఇతర పోలింగ్ సిబ్బంది నియామకాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కంట్రోల్ రూముల సెల్ నెంబర్లు ఇతర కార్యక్ర మాలకు నిర్వహణకు సంబంధించిన ఫోన్ నెంబర్లు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును ఉల్లంఘనలపై బృందాలు చేసిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి, సూక్ష్మ పరిశీలనకు రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు కచ్చితంగా నిర్వ హించాలన్నారు. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 64,471 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 37,114 మంది పురుషులు, 27,355 మంది స్త్రీలు ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఉన్నారన్నారు. వీరు ఓటు హక్కును సద్విని యోగం చేసుకునేందుకు వీలుగా 95 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బందికి సూక్ష్మ పరిశీలకులకు మొదటి దశ ట్రైనింగ్ ఈనెల 17న రెండో దశ ఈనెల 20న నిర్వహించనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అమలాపురం డివిజన్ సంబంధించి గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల వెచ్చవారి అగ్రహారం నందు, రామచంద్రపురం డివిజన్ సంబంధించి విఎస్ఎం ఇంజినీరింగ్ కాలేజ్ నందు, కొత్తపేట డివిజన్ సంబంధించి గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు గాను 11 జోన్లు, 12 రూట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లావ్యాప్తంగా 210 బ్యాలెట్ బాక్స్ లను 10 శాతం రిజర్వుతో ఏర్పాటు చేశామన్నారు బ్యాలెట్ పత్రాలను ఐదు శాతం రిజర్వ్తో 67,725 పత్రా లను సిద్ధం చేసినట్లు తెలిపారు.

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్‌పి బి.కృష్ణారావు తదితరులు

124 మంది మైక్రో అబ్జర్వర్లను నియ మించామన్నారు. మొత్తం 43 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. రిసెప్షన్ కేంద్రాన్ని ఏలూరు సిఆర్ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేశారని, అక్కడే ఓట్ల లెక్కింపు కూడా నిర్వహిస్తారన్నారు. కంట్రోల్ రూమ్ నందు మీడియా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి బి. కృష్ణారావు, డిఆర్ఒ బిఎల్ఎన్ రాజకుమారి, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు తదితరు లు పాల్గొన్నారు.

కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

కగార్ పేరుతో ఆదివాసులను, మావోయిస్టులను ప్రభుత్వం తన బలగాలతో హతమార్చడం హేయమైన, అప్రజాస్వామిక చర్య అని విద్యార్థి, హక్కులు, ప్రజా సంఘాల ప్రతినిధులు నినదించారు. అటవీ సంపదను, సహజ వనరులను పెట్టుబడిదారులకు అప్పగించడం కోసం ప్రజలు, ఆదివాసుల ప్రాణాలను బలిపెట్టడం రాజ్యాంగాన్ని ఉల్లంగించడమేనని వారు పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అమలాపురం స్థానిక గడియారం స్తంభం సెంటర్ లో వారు నిరసన చేపట్టారు. ఉభయ రాష్ట్రాల వ్యాప్తంగా ప్రజాసంఘాలు, హక్కుల సంఘాలు, వామపక్ష సంస్థల పిలుపు మేరకు స్థానిక గడియార స్తంభం వద్ద నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్‌యు నాయకులు రేవు తిరుపతిరావు, పిడిఎం రాష్ట్ర నాయకులు దీపాటి శివప్రసాద్, ఎపిఆర్‌సిఎస్ జిల్లా కార్యదర్శి కొండా దుర్గారావు, పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు ఎ.బాబూరావు, విసికె రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, కెవిపిఎస్ నాయకులు శెట్టిబత్తుల తులసి, మానవహక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి, జిల్లా ప్రధాన కారదర్శి ఎన్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గడియార స్తంభం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సమస్యల పరిష్కారానికి విఆర్ఒల డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని మండల గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం(విఆర్ఒ) డిమాండ్ చేసింది. గ్రామ రెవిన్యూ అధికారుల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు గురువారం మండల, పట్టణ పరిధిలోని సచివాలయాలలో గ్రామ, వార్డు రెవిన్యూ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న విఆర్ఒలను రేషనలైజేషన్లో భాగంగా గ్రేడ్- 1, గ్రేడ్ -2 లుగా విభజించాలన్నారు. గ్రేడ్-1 విఆర్ఒలకు తహశీ ల్దార్ డిడిఒగాను, గ్రేడ్-2 విఆర్ఒలకు గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ, మునిసిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్‌లు, డిడిఒలుగా విభజించడంతో లైన్ డిపార్ట్మెంట్ (రెవెన్యూ శాఖ)లో విధులు నిర్వహించే తమపై పని వత్తిడి పెరగడంతో బాటు, ఆరోగ్య పరమైన సమస్యలు తలేత్తు తున్నాయని వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తాజాగా చేపట్టనున్న సచివాలయాల హేతుబద్ధీకర ణలో పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎంవి.సుబ్బ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తహశీల్దార్ హామీనిచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో విఆర్ఒలు రెడ్డి సుబ్రహ్మణ్యం, కడలి బాలాజీ, కనకాల వెంకటరావు, భాస్కర రావు, లంక నాగేంద్ర ప్రసాద్, దారా కమలతో పాటు పలువురు విఆర్ఒలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న విఆర్ఒలు

చెస్ టోర్నమెంట్‌లో 'విక్టరీ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం

గుంటూరు జిల్లా మంగళగిరి హ్యాపీ రిసోర్ట్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్లో అమలాపురం విక్టరీ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో ద్రాక్షారపు సాత్విక్ ఓపెన్ కేటగిరీలో ప్రతిభ కనపరిచి రూ.3వేల గదు బహుమతి సాధించగా అమలాపురం విద్యానిధి స్కూల్ విద్యార్థులు బండారు నానిబాబు అండర్-15 ప్రథమస్థానం, జాన్ బ్లెస్సి అండర్-11 ప్రథమ స్థానం సాధించి చెరో రూ.2వేల నగదు బహుమతి సాధించారు. అలాగే తాటిపాక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి పనిశెట్టి అవినాష్ అండర్-13లో ద్వితీయ స్థానం సాధించి రూ.1000 నగదు బహుమతి సాధించాడు. విజేతలకు గుంటూరు జిల్లా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్ర రాజు బహుమతులు అందజేయగా రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారని కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

మృతుల కుటుంబాలకు రమణారావు పరామర్శ

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను గురువారం అమలాపురం నియోజకవర్గ వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటలో సాకా సుందరమ్మ మృతి చెందగా ఆమె కుమారుడు బాలరాజు కుటుంబాన్ని, గోపవరంలో కుంచే వెంకటేశ్వరరావు కుటుంబాన్ని, ఉప్పలగుప్తం పంచాయితీ పేరాయి చెరువులో పరమట శ్రీను తల్లి మృతిచెందగా ఆయన కుటుంబాన్ని కుంచే రమణారావు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు పెయ్యల విష్ణుమూర్తి, వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజ్, నడింపల్లి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్ తదితరులు ఉన్నారు.

ఉప్పలగుప్తంలో మృతురాలి చిత్రపటం వద్ద రమణారావు నివాళి

బాస్కెట్‌బాల్ పోటీల్లో 'తూర్పు'నకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పిఠాపురం హై స్కూల్ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు జరిగిన అండర్-16 రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్బాల్ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలురు జట్టు రాష్ట్ర ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన రామచంద్రపురం కృత్తి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థి వి.తేజస్వరూప్ ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కారకుడయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు జంపని రఘురాం తెలిపారు. ఈ సందర్భంగా తేజస్వరూప్‌ను పలువురు అభినందించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎ.అరుణోదయ కుమార్ గ్రంథాలయాధికారి ఎన్ చక్రధరరావు, సీనియర్ అధ్యాపకులు ఎ.వీరన్న, క్లాస్ టీచర్స్ వైవివివి.ప్రసాద్ ఎ.అనుపమ , ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల టీమును అభినందించారు

రాష్ట్ర ప్రథమ స్థాయిలో విజేతగా నిలిచి ట్రోఫీ అందుకుంటున్న జట్టు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని జెసి చిన్నరాముడు సూచించారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సంద ర్భంగా చేపట్టిన ర్యాలీని అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బారావు, జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్‌లతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. హెల్మెట్ ధరించక పోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించ కపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నా రన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణా శాఖ జనవరి నుంచి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తుంద న్నారు.

పౌల్ట్రీలను పరిశీలించిన వైద్య బృందం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిన నేపథ్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పౌల్ట్రీ ఫారాలను ర్యాపిడ్ రెస్పాన్స్ సర్వైవల్ టీమ్స్ పరిశీలించి, నివేదికలు అందజేస్తారని చాగల్లు వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ యు ముఖేష్ తెలిపారు. గురువారం ఉండ్రాజవరం మండలంలోని కోళ్ల ఫారాలను మూడు టీములు సర్వే చేస్తున్నాయన్నారు. రాజానగరం ఎడిఎహెచ్, ఎంఎస్ఎన్.మూర్తి ఆధ్వర్యంలో బృందం ఉండ్రాజవరం, పాలంగి గ్రామాల్లోని పౌల్ట్రీలను పరిశీలించింది. కోళ్ల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై సర్వే నిర్వహించారు. అక్కడ ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని తెలిపారు. ఈ బృందంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ జి.ముత్యాలరావు, పశు సంవర్ధక శాఖ సహాయకులు జి.అంబేద్కర్, ఆర్.గౌతంకుమార్, కె.దుర్గాప్రసాద్ ఉన్నారు.

బాలలకు నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక భవిత కేంద్రంలో గురువారం బాల నేత్ర బంధువు కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. వికలాంగ బాలలతోపాటు, మహాత్మా గాంధీ పాఠశాల బాలలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.పూజారెడ్డి, వై.శివగణేష్ పాల్గొన్నారు.

ఒరిజినల్ సేల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు **షేక్ అమీన సాహెబ్,** S/o. షేక్ మదీన సాహెబ్ (లేటు), డో.నెం. 1-452, సింగరాయ కాలనీ, అనపర్తి, తూ॥గో॥జిల్లా ఇచ్చిన సంజాయిషీ ప్రకారం నా క్లయింటు యొక్క **ఒరిజినల్ సేల్ దస్తావేజు 2138/2020,** అనపర్తి సబ్ రిజిష్టర్ గారి ఆఫీస్‌లోరిజిష్టర్ కాబడిన ఒరిజినల్ సేల్ దస్తావేజు **ది. 28-12-2024వ తేదీన** నా క్లయింటు పీరా రామచంద్రపురం నుండి అనపర్తి తన బైక్‌పై దస్తావేజు గల కవరు వెనుక హుక్కుకు తగిలించుకుని వస్తుండగా అనపర్తి సెంటర్ నందు పడిపోయినది. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

వి.బి.భాస్కరరావు, అడ్వకేట్
డో.నెం. 5-61, వి.ఆర్.పురం, అనపర్తి
సెల్: 93953 89623

వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు గిరిజాకుమారికి సత్కారం

గిరిజాకుమారిని సత్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన సన్నవిల్లి-నంగవరం ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారిని గురువారం పలువురు ఘనంగా సత్కరించారు. సన్నవిల్లి లోని గిరిజాకుమారి నివాసంలో ఆమెను వైసిపి నాయకులు సుంకర బుజ్జి,దేవరపల్లి వెంకటేశ్వర రావు, పోలిశెట్టి వీరబాబు, సలాది పట్టాభి, దేవరపల్లి రాంబాబు, సలాది రామకృష్ణ, దూలం సూరి తదితరులు దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. పదవి ద్వారా వైసిపి బలోపేతానికి పార్టీ పూర్వ వైభవానికి కృషిచేసి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

నేడు నాలుగు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి మెయిన్ రోడ్ లో 11 కెవి లైన్ విద్యుత్ స్తంభాలు మార్చుటచే శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు గురువారం ఒక తెలిపారు. నగరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పాశర్లపూడి, పాశర్లపూడి బాడవ, బి.దొడ్డవరం, పెదపట్నం లంక, పాశర్లపూడిలంక, బాడిలంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.

సామూహిక ఎలుకల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల సామూహిక నిర్మూలనపై గురువారం రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలుకల నిర్మూలన మందుల పంపిణీ చేశారు.

ముమ్మిడివరం: రైతులంతా ఇక కాలంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అయినా పురం రైతు సేవా కేంద్రం వద్ద గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎలుకలు నివారణకు రైతులంతా పంట పొలాల్లో బొరియలు చేసి బొరియలలో బ్రోమోడయోలిన్ 2 గ్రాముల మందును 96 గ్రాముల నుకలతో కలిపి సజీవ బొరియకు 10 గ్రాములు చొప్పున బూంది పొట్లాలుగా పెట్టి ఎలుకల నివారణకు రైతులు సమిష్టిగా కషి చేయడం ద్వారా ఎలుకలను నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల మందు అందేస్తున్న అల్లవరం ఎఒ సత్యనారాయణ

అల్లవరం: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నిర్మూలనకు మందు పంపిణీ చేశారు. అల్లవరం మండల వ్యవసాయాధికారి ఎన్‌విి.సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంటలో ఎలుకల నష్ట తీవ్రత తగ్గించుటకు రైతులందరూ సామూహికంగా ఒకేసారి బ్రోమోడియోలోన్ ఎలుకల మందును ఉపయోగించాలని అన్నారు. రైతులకు ఉచితంగా బ్రోమోడియోలోన్ ఎలుకల మందును పంపిణీ చేశారు. ఒక ఎకరాకు విషపు ఎరను తయారు చేయుటకు 4 గ్రాముల బ్రోమోడియోలోన్ మందు, 4 గ్రాముల నూనె, 192 గ్రాముల నూకలు కలిపి విషపు ఎరను తయారు చేయాలన్నారు. ఈ విధంగా తయారు చేసిన విషపు ఎరను 10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టి ఎలుకల బొరియల్లో పెట్టాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మొల్లేటి శుభ గణేష, గ్రామ ఉద్యాన సహాయకులు చింత వెంకట ఈశ్వర్, ప్రకతి వ్యవసాయ సిబ్బంది,రైతులు వాసర్ల సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయినాపురంలో రైతులకు ఎలుకల మందు పంపిణీ

పాస్‌పోర్ట్ పడి పోయినది

కాశి దుర్గాదేవి భర్త ప్రసాద్ రావు, కర్రీవానిరేవు, తోట్ల పాలెం స్కూల్ దగ్గర, కొత్తలంక వాసిని. ది **09-02-2025** న నేను నా పాస్ పోర్ట్ నెం. **ఆర్ 4550139** గల పాస్ పోర్ట్ ను వీసా నిమిత్తం అమలాపురం ఏజెంట్ వద్దకు హ్యాండ్ బ్యాగ్ లొ పెట్టుకుని ముమ్మిడివరం నుండి అమలాపురం ఆటోలో వెళ్తుండగా మార్గ మధ్యలో అనాతవరం సెంటర్ కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ పాస్ పోర్ట్ పడిపోయినది. వెంటనే ఈ పోస్ పోర్ట్ కోసం వేతకగా దొరకలేదు.నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరిప్రార్థిస్తున్నాను. అందజేసినవారికి తగు పారితోషికం ఇవ్వబడును.

కాశి దుర్గా దేవి,
భర్త ప్రసాద్ రావు ,డోర్ నెం.1-92, కర్రీ వానీ రేవు, తోట్లపాలెం స్కూల్ దగ్గర, కొత్తలంక,ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం.98668 42792.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సివిల్ జడ్జి (అడిషినల్ డివిజన్) గారి కోర్టులో..
O.S. No:120/2015
నామాల శ్రీనివాసరావు @ శ్రీనివాస్ చౌదరి ...వాది
మరియు
1) మేదరమెట్ల సుధారాణి వగైరాలు ...ప్రతివాదులు
To,
D11) పర్వత్తిని తేజ @ తేజస్వి, S/o సీతారామారావు (లేట్) బి॥ మైనర్ రి॥ బై మధర్, పర్వత్తిని లక్ష్మీ W/o సీతారామారావు (లేట్) R/o మాచర గ్రామం, కపిలేశ్వరపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
పై నెంబర్ దావాలో పై కోర్టు వారి నుండి మీకు నోటీసులు జారీ చేయించగా మీరు సదరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 24-02-2025 వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజు ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్ష మందు తీర్మానించ బడును.
కోర్టు వారి ఉత్తరాల ప్రకారం
వాయిదా ది. 24-02-2025
ఇట్లు
శ్రీ బి. అనిల్ కుమార్,
వాది తరపు న్యాయవాది, నరసరావుపేట.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
I.A. No. 461/2022, O.S. No. 65/2019
Between:
విప్పర్తి మాధవరావు -పిటీషనర్/వాది
AND
విప్పర్తి శ్రీరాములు and Others
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
పేపరు ప్రకటన
5వ రెస్పాండెంట్/ 5వ ప్రతివాది:
ముత్తాబత్తుల దుర్గ, W/o. జితేంద్ర, హిందువు, గృహిణి, వయస్సు 53 సం॥లు, డో.నెం. 5-32, ఇందుపల్లి, అమలాపురం రూరల్ మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
పై నంబరు దావాలో O.S. 65/2019 లో I.A. 461/2022 లో 5వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు అమలు జరిపినను మీరు తీసుకొని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము 5వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆర్డర్ పాస్ చేసినారు. మీ **వాయిదా ది. 19-02-2025వ తేదీన అయి ఉన్నది.** మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను కోర్టు వాయిదా రోజున శ్రీ కోర్టులో హాజరై మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట మీ అభ్యంతరములను తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.
వాయిదా: 19-02-2025
సమయం: ఉదయం 10.30 ని॥లకు
SRI.K.MALLAPA RAJU
SRI.K.S.SRIRAM
Advocates, Amalapuram

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
I.A. No. 462/2022, O.S. No. 65/2019
Between:
విప్పర్తి మాధవరావు -పిటీషనర్/వాది
AND
విప్పర్తి శ్రీరాములు and Others
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
పేపరు ప్రకటన
5వ రెస్పాండెంట్/ 5వ ప్రతివాది:
ముత్తాబత్తుల దుర్గ, W/o. జితేంద్ర, హిందువు, గృహిణి, వయస్సు 53 సం॥లు, డో.నెం. 5-32, ఇందుపల్లి, అమలాపురం రూరల్ మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
పై నంబరు దావాలో O.S. 65/2019 లో I.A. 461/2022 లో 5వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు అమలు జరిపినను మీరు తీసుకొని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము 5వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆర్డర్ పాస్ చేసినారు. మీ **వాయిదా ది. 19-02-2025వ తేదీన అయి ఉన్నది.** మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను కోర్టు వాయిదా రోజున శ్రీ కోర్టులో హాజరై మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట మీ అభ్యంతరములను తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.
వాయిదా: 19-02-2025
సమయం: ఉదయం 10.30 ని॥లకు
SRI.K.MALLAPA RAJU
SRI.K.S.SRIRAM
Advocates, Amalapuram

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
I.A. No. 463/2022, O.S. No. 65/2019
Between:
విప్పర్తి మాధవరావు -పిటీషనర్/వాది
AND
విప్పర్తి శ్రీరాములు and Others
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
పేపరు ప్రకటన
5వ రెస్పాండెంట్/ 5వ ప్రతివాది:
ముత్తాబత్తుల దుర్గ, W/o. జితేంద్ర, హిందువు, గృహిణి, వయస్సు 53 సం॥లు, డో.నెం. 5-32, ఇందుపల్లి, అమలాపురం రూరల్ మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
పై నంబరు దావాలో O.S. 65/2019 లో I.A. 461/2022 లో 5వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు అమలు జరిపినను మీరు తీసుకొని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము 5వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆర్డర్ పాస్ చేసినారు. మీ **వాయిదా ది. 19-02-2025వ తేదీన అయి ఉన్నది.** మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను కోర్టు వాయిదా రోజున శ్రీ కోర్టులో హాజరై మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట మీ అభ్యంతరములను తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.
వాయిదా: 19-02-2025
సమయం: ఉదయం 10.30 ని॥లకు
SRI.K.MALLAPA RAJU
SRI.K.S.SRIRAM
Advocates, Amalapuram